@netifocusnews @focustv www.netifocusnews.com
TS-18-0006625
FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం
# నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
COMPLIMENTARY COPY
తెలుగు డిజిటల్ దినపత్రిక
ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | ఆదివారం 24, డిసెంబర్ 2023 | పేజీలు: 04

# సేవ కోసం జీవితం త్యాగం



## మేటి సం'క'ల్పం 'పంజా' విసిరేనా?

## త్యాగశీలి కల్పనకు అడుగడుగునా అడ్డంకులే..

### ఉన్నత ఉద్యోగ త్యాగం ప్రజాసేవ కోసమే అంకితం

- సుస్థిర ప్రజాసేవ సంకల్పం కలిగిన "కల్పన" భవిష్యత్తుకు భరోసా వరిస్తుందా!
- ఆదిలోనే అణిచివేయబడ్డప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో మేల్కొని ముందుకు సాగుతుంది
- మల్లయ్య "మనవరాలా" మజాకా.. ఒంటరి పోరుతో గులాబీ" బాస్" మదిలో స్థానం సంపాదిస్తుంది..
- భీఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ మహిళా నాయకురాళ్లలో అత్యంత జ్ఞానవంతురాలు..
- 20సం... విద్యాసేవ 5సం... ట్రస్ట్ సేవలు దయన్న శిష్యురాలిపై సర్వత్ర అభిమాన చర్చలు..
- వరంగల్ పార్లమెంట్ బరిలో పట్టున్న సామాజిక మహిళా నేతగా పంజా కల్పన..
- ఉపాధ్యాయురాలు కాస్త రాజకీయ సేవకురాలుగా జీవిత పరీక్షకు సిద్ధంకానున్నారు..
- గులాబీ పార్టీలో "కల్పన" పట్టు సాదించాలని ప్రజలు కోరుకుంటున్నారు..

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్) డిసెంబర్ 23:

**త్యాగమూర్తీల జీవిత చరిత్రలో** ప్రస్తుతం పంజా.. కల్పన నిలిచిపోనున్నారు. చరిత్ర ఒరవడికి శ్రీకరం చుట్టనున్న గులాబీ బాస్ మాజీ సీఎం కేసీఆర్ దృష్టిలో వరంగల్ పార్లమెంటు స్థానం పోటీ అత్యంత కీలకంగా మారిపోయిందని గులాబీ శ్రేణుల్లో పట్టుసాధింపు చర్చ కొనసాగుతుంది. పలువురు ముఖ్యనాయకుల పేర్లతోపాటు ప్రస్తుత ఎంపీ పేరును పరిగణలోకి తీసుకొని గెలుపు కోసం తీవ్రంగా పరిగణిస్తూ శ్రమిస్తున్న గులాబీ బాస్ ఆలోచలో ఉన్నపాటుగా పంజా కల్పన పేరు ప్రస్తావనలోనికి వచ్చినట్టు విశ్వాసనీయ సమాచారం. సేవా, త్యాగానికి మారుపేరుగా పిలుచుకునే పంజా .కల్పన వరంగల్ పార్లమెంట్ స్థానంలో ప్రత్యేక మిగతా 2లో..





## మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించాలి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు మంత్రి సీతక్క వినతి
- సీతక్కకు చీర బహుకరించిన రాష్ట్రపతి

2




# అచ్చంపేటలో ప్రజావాణికి విశేష ఆదరణ



- నేరుగా నియోజకవర్గ సమస్యలను ఎమ్మెల్యేతో వెలిబుచ్చుకుంటున్న ప్రజానీకం..
- అంగు ఆర్భాటం లేదు..
- సామాన్యుడి స్థాయిలో ప్రజలకు సేవ చేయాలనే తపన..
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) -చారకొండ వెంకటేష్, డిసెంబర్ 23:

**కాంగ్రెస్ ప్రభుత్వం** ఏర్పడిన అనంతరం ప్రతి నియోజకవర్గంలో క్యాంప్ కార్యాలయంలో ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరిగింది. నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం ప్రజావాణి కార్యక్రమానికి నియోజకవర్గ ప్రజలు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాలతో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణకు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... పాలకుని కాదు సేవకుని అనడంలో ప్రజావాణికీ శ్రీకారం అన్నారు.



ఒకప్పుడు క్యాంప్ ఆఫీస్ అంటే భయం, అదే ఆఫీస్ లో ప్రజలు స్వేచ్ఛ, సంతోషాన్ని వెలబుచ్చుడం తృప్తితో ఉన్నారన్నారు. ప్రజలు, ప్రజా నాయకుణ్ణి పరిపాలనలో వినతులు విన్నవించుకోవడం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే స్థాయి పక్కనపెడితే సామాన్యులకు అండగా ప్రజలకు చేరువగా పరిపాలన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రజలు మిగతా 2లో..

## ముగిసిన రాష్ట్రపతి శీతకాల విడిది

హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్) -డిసెంబర్ 23:

**తెలంగాణలో భారత** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శీతాకాల విడిది ముగిసింది. శనివారం ఆమె హకీంపేట వైమానిక కేంద్రం నుంచి ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. రాష్ట్రపతికి గవర్నర్ తమిళిసై, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు వీడ్కోలు పలికారు. శీతాకాల విడిది కోసం రాష్ట్రపతి డిసెంబరు 18న హైదరాబాద్ బొల్లారంలోని తన నివాసానికి వచ్చారు. పర్యటనలో భాగంగా పోచంపల్లిని రాష్ట్రపతి సందర్శించారు. థీమ్ పెవిలియన్ పార్కులో చీరల తయారీ యూనిట్‌ను, అక్కడ కార్మికులు మగ్గాలపై నేస్తున్న చీరలను ఆసక్తిగా పరిశీలించారు. అవార్డు గ్రహీతలైన నేత కార్మికులతోనూ భేటీ అయ్యారు. అలాగే బొల్లారంలోని తన నిలయంలో రాష్ట్ర గవర్నర్, సీఎంలకు, ప్రజాప్రతినిధులకు, ప్రముఖులకు ఎట్ హెూం తేనేటీ విందు ఇచ్చారు.



నిత్య నూతనంగా వెలువడుతూ..
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక
సంచలన వార్తా కథనాలతో నిత్యం విశేష పాఠకాధరణ పొందుతున్న నేటి ఫోకస్ న్యూస్ డిజిటల్ తెలుగు దిన పత్రికకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల వారిగా, నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, మండలాల వారిగా బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు
ఈ క్రింది నెంబర్‌కు సంప్రదించగలరు.
9848488596
FOCUS TV TELUGU

# సేవ కోసం జీవితం త్యాగం

(మొదటి పేజీ తరువాయి..)



ఆకర్షణీయంగా నిలుస్తూ "సెంటర్ ఆఫ్ అట్రాక్షన్" కలిగిన మహిళ సేవా నాయకురాలుగా పేరు గడిస్తున్నారు. మహిళా నాయకురాలిగా మంచి పేరున్న కల్పనకు మంచి రోజులు రాబోతున్నాయని గులాబీ శ్రేణులు చర్చించుకుంటున్నారు. తన త్యాగమే తనకు" బలం" తను అణిచివేయబడిన విధానమే తన రాజకీయ భవిష్యత్తుకు పునాది ఆయుధంగా మలుచుకొని అవమానాలు కృంగదీసినప్పటికీ అణిచివేతలు వ్యక్తిగత ఎదుగుదలపై కక్షసాధింపు చర్యలు కొనసాగించబడినప్పటికీ పంజా కల్పన ఆత్మవిశ్వాసం, వ్యక్తిగత పోరాటం ముందు అదృశ్య శక్తుల,వ్యతిరేక పోరాటాలు బలాదూర్ కావాల్సిందేనని గులాబీ శ్రేణులు విశ్వాసం వ్యక్తపరుస్తున్నారు. సస్యశ్యామలమైన మంచి మనసుతో పేద విద్యార్థుల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న పంజా కల్పన ఉద్యోగరీత్యా స్కూల్ అసిస్టెంట్ "మ్యాథ్స్" ఉపాధ్యాయురాలైనప్పటికీ సేవా పటిత్వంలో ఎనలేని కీర్తి, ప్రతిష్టలు అధిరోహించారు. తన సొంత పిల్లలనిద్దరిని తనతోపాటు ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం కొనసాగించిన ఉపాధ్యాయురాలిగా తన ఉన్నత భావాల్ని సమాజానికి ఆదర్శవంతంగానిలిపి చూపించగలిగారు. సాంకేతిక రాజకీయాలకు దీటుగా ప్రశ్నించగల సమర్థవంతురాలై వరంగల్ పార్లమెంటు స్థానం పోటీ కొరకు పాటుపడుతున్నారు. మహిళ రాజకీయ నాయకురాల్లను అతి చిన్న చూపుచూస్తూ అవహేళన పరుస్తున్న నేటి కుల్లు రాజకీయాల నాయకుల మధ్య ఎర్రబెల్లి దయన్నను అనుసరిస్తూ రాజకీయ ఎత్తుపల్లాలను, ఎత్తుగడలను అలవోకగా అభ్యసించి తను విశ్వసించిన సేవా లక్ష్యసాధనలో ఒంటరి పోరాట యోధురాలై పార్లమెంటు ఎన్నికల్లో పోటీ పోరాటం చేయడం కోసం సంసిద్ధురాలైంది. రాజకీయ పలుకుబడి అంగు, ఆర్భాటంలేవి లేకున్నా సంపూర్ణమైన రాజకీయ పరిజ్ఞానవంతురాలుగా పేరు సంపాదించుకుంటుంది. కల్పన సంకల్పం గొప్పదని ఆచితూచి అడుగు వేస్తూ ఆచరణకు సాధ్యం కానీ అమల్లను ప్రశ్నించడంలో సాంకేతిక పరిజ్ఞానం కలుగలుపు చేసుకుంటుందని మేధావులు అభివర్ణిస్తున్నారు. వేలమంది ఉపాధ్యాయులు పంజా .కల్పన రాజకీయ భవితత్వంపై ఆతృతంగా ఎదురుచూస్తూ వరంగల్ పార్లమెంట్ స్థానంలో పోటీచేస్తే తప్పకుండా గెలిపించుకొని తీరాలని ఆత్రుతంగా ఎదురుచూస్తున్నారు. వంశపారంపర్యంగా త్యాగదనుల కుటుంబంలో పుట్టి పెరిగిన కల్పన ప్రజాసేవ కొరకు ఉద్యోగ జీవితాన్ని త్యాగంచేసి రాజకీయ ఆరంగేట్రంలో అడుగడుగునా అణచివేయబడినారు. ఆమె ఒక సామాన్య విద్యావేత్తగా గణిత శాస్త్ర విభాగ ఉపాధ్యాయురాలిగా సేవా త్యాగానికి మారుపేరుగా కొనసాగిన తన జీవన విధాన శైలిలో చోటు చేసుకున్న హఠాత్ పరిణామాలు ,పిడుగు లాంటి పెరుమార్పులు సంభవింపచేయబడగా.. ఉన్న ఉద్యోగం వదులుకొని రాజకీయ రంగ ప్రవేశం చేసే అవకాశం కాస్త చేజారి జీవితమే అంధకారమై రోడ్డున పడ్డ దుస్థితి నేటికీ తన జీవన విధానంపై అనుకోలేని దెబ్బలు తీసాయి.

### మదిలో వేదన.. మనసులో ఆలోచన..

ఉన్న కాస్త ఉద్యోగాన్ని ఒదులుకొని ప్రత్యక్ష ప్రజాసేవకు పూనుకున్న తీరుపై పంజా.కల్పన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగం విఆర్ఎస్ తీసుకొని 25 సంవత్సరాల సర్వీసును త్యాగం చేసి ప్రజాసేవ చేయాలనే దృఢ సంకల్పంతో రాజకీయ తొలి అడుగు వేసిన పంజా కల్పనపై రాజకీయ కుట్రదారుల బాణస్రాలు తన ఎదుగుదలపై ప్రారంభ దశలోనే కోలుకోలేని దెబ్బలుతీసి ఇబ్బందులకు గురిచేసాయి . తొర్రూరు మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో వార్డు కౌన్సిలర్ మెంబర్గా పోటీలో నిలువాలనుకున్న తనను సొంత పార్టీ నాయకులే అడ్డుకొని తన ఎదుగుదలను ఆరంభంలోనే అడ్డుకట్టవేసి టికెట్ రాకుండా చేయడం మూలాన "కల్పన" మదిలో ఎక్కడలేని వేదన కలిగింది. ఎర్రబెల్లి దయన్న శిష్యురాలిగా రాజకీయ సేవా జీవితం ప్రారంభిద్దామనుకున్నా కల్పనకు టికెట్ కేటాయింపులో మొండిచేయి తగలడంతో ఒక్కసారిగా తన జీవిత అంధకార భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిన విధానాన్ని గుర్తుకు చేసుకొని గుండెలనిండా వేదనపడ్డారు. మనసులో దృఢమైన సేవా సంకల్పం కలిగి ఉన్నప్పటికీ అందివచ్చిన అవకాశం కోల్పోవడంతో తన మనసులో జీవనం మునగడపై పునరాలోచన మొదలుపెట్టారు. ఎక్కడైతే కోల్పోయానో అక్కడే సాధించాలనే విశ్వాస సంకల్పంతో దయన్న" సేవా ట్రస్ట్"కు వెలకట్టలేని సేవలందిస్తూ తన రాజకీయ సేవా జీవితాన్ని పున:ప్రారంభించారు.



### బలాఢ్యుల చేతిలో భంగపాటు..

ఉన్నత భావాలతో కలిగిన పంజా కల్పన రాజకీయ జీవితాన్ని అంధకారంలోకి నెట్టివేయాలని ముమ్మర ప్రయత్నాలు చేసిన సొంత పార్టీ బలాఢ్యులైన రాజకీయ నాయకుల చేతిలో బంగపాటు కలిగిన పంజా. కల్పన తన రాజకీయ జీవితాన్ని ఆరగెట్రంలోనే అందలమెక్కాలనే ఆలోచన చేయకుండా తనకు కలిగిన బంగపాటును దిగమింగుకొని మొక్కవోని ఆత్మవిశ్వాసంతో ముందుకు కొనసాగిన తీరు మేధావి రాజకీయాలకు దారితీస్తున్నట్టు అద్దంపట్టిన విధానాన్ని కొనసాగిస్తున్నారు. తొర్రూరు మండలంలో వార్డు కౌన్సిల్ మెంబర్గా అవకాశం కోసం ముమ్మర ప్రయత్నాలకు కొనసాగించినప్పటికీ విలువైన తన త్యాగానికి అగ్ని పరీక్షగా మారిన కౌన్సిలర్ మేంబర్ సీటు నిరాకరణలో తనపై అవిశ్వాసం ప్రకటించిన రాజకీయ పార్టీ నాయకులపై సైతం విశ్వాసం ప్రకటించి దయన్న ట్రస్ట్ సేవలో నిమగ్నురాలై అంచలంచెలుగా ఎదిగిన తీరు ముమ్మాటికి ఆదర్శవంతమైనది. ట్రస్ట్ సేవలో వేల మంది విద్యార్థులను కూడగట్టుకొని ప్రభుత్వ ఉద్యోగ పరీక్ష పోటీ తర్ఫీదుకు శిక్షణ తరగతులు ఏర్పాటుచేసి ఉపాధ్యాయురాలు కాస్త అధ్యాపకురాలిగా మారి తన రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన బడుగు, బలహీన వర్గాల మహిళల జీవితాల్లో ఆర్థిక ఎదుగుదలను పెంపొందించడం కొరకు ఏకైక లక్ష్యసాధన ఆశయాలతో సెర్ప్, స్త్రీనిధి సహాయ, సహకారాలతో 10 వేలమంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ కల్పించి కుట్టు మిషన్లను పంపిణీ చేసి బృహత్కార మార్గదశలో ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్గా సామాన్య మహిళల జీవితాలలో వెలుగులు నింపే దిశ ,నిర్దేశ మార్గాలను నెలకొల్పగలిగినారు. మహిళా సాధికారతలో కీలక పాత్ర పోషిస్తూ......క్రమకమేనా ట్రస్ట్ సేవలందిస్తూనే మరుగున పడ్డ తన రాజకీయ సేవా జీవితాన్ని తిరిగి ప్రారంభించే కోణంలో సేవా శక్తిమంతురాలిగా ఎదుగుదలకు తనకప్పగింపబడిన ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ బాధ్యతలు సహాయపణంగా పెట్టుకుని అట్టి సదవకాశాన్ని అప్పగించిన ఎర్రబెల్లి దయన్నకు కృతజ్ఞతలు చెప్పుకుంటూనే అనిచివేతను, అవమానాలను అధిగమించి వరంగల్ పార్లమెంటు బరిలో పోటీలో నిలిచే మహిళ రాజకీయ నాయకురాలిగా శక్తి, సామర్థ్యాలు సంపాదించుకున్నారు.

### త్యాగపోరాటం ఫలితాన్నిచ్చేనా!

సంపన్నులకు నిలయంగా మారిన రాజకీయ వేడి వాతావరణంలో మహిళలు రాజకీయ భవిష్యత్తును పరీక్షించుకొని, నిర్మించుకోవడం ముమ్మాటికి కష్టమైనప్పటికీ రాజకీయాల్లో నిలదొక్కుకొని, నిలబడడం అన్ని సౌకర్యాలు కలిగిన బలమైన రాజకీయ నాయకుల వల్లనే కాలేకపోతున్న సందర్భాలు ప్రస్తుత రాజకీయాల్లో నెలకొంటున్నాయి. ఉద్యమస్ఫూర్తితో కొంతమంది ,రాజకీయ స్ఫూర్తితో మరికొంతమంది ఎన్నికలబరిలో నిలబడడం ఆనవాయితీగా మారిపోయింది. ప్రజాసేవే జీవితంగా భావించిన కొంతమంది నాయకులు, నాయకురాల్లు వాళ్లజీవితాలను త్యాగం చేసుకుని ప్రజాసేవ కోసం పరితపిస్తున్న పరిస్థితులను వీక్షిస్తున్నాము .అందులో భాగంగానే పంజా. కల్పన తన జీవితంలో సర్వంకోల్పోయి బాధలను అనుభవిస్తున్న పరిస్థితుల నుండి రాజకీయ నాయకురాలిగా శక్తి, సామర్థ్యాలను కూడబెట్టుకున్న పరిస్థితులను ఎల్లవేళలా అభినందించాలి. త్యాగానికి తగిన ఫలితం దక్కకపోయినప్పటికీ త్యాగాలతో ఫలితాలు వరిస్తాయనే బలమైన సంకల్పమే "కల్పన" రాజకీయ శక్తిగా ఎదుగడానికి దోహదపడినాయని విశ్వసించాల్సివుంది. ప్రస్తుత బీఆర్ఎస్ పార్టీ వరంగల్ పార్లమెంటు స్థానం కోసం పోటీలో నిలుస్తున్న నాయకుల త్యాగాలలో పంజా.కల్పన త్యాగం అత్యంత విలువైనదని సామాన్య ప్రజల నుండి మొదలుకొని మేధావి వర్గం వరకు అభివర్ణిస్తూ అభినందిస్తున్నారు. అన్ని కోలిపోయిన స్థితిలోనుండి రాజకీయ శక్తిగా ఎదగడం మామూలు విషయం కానప్పటికీ సేవా కుటుంబంలో జన్మించిన దాసరి మల్లయ్య పూర్వపు కాంగ్రెస్ నాయకుని మనవరాలుగా పంజా .కల్పన తన తాత సేవా ఆశయాలపై మక్కువతో ముందుకు దూసుకుపోతున్న తీరు సర్వప్రజాభిమానాలు పొందుకుంటున్నారు. నిస్వార్థమైన తన త్యాగంపై బలమైన విశ్వాసంతో ముందుకు సాగుతూ లక్ష సాధనను చేరువయ్యే విధంగా ప్రణాళికలు సిద్ధపరచుకుంటున్న తీరు ముమ్మాటికి ఆదర్శమైనవి.

### గులాబీ భాస్ కరుణిస్తే గెలుపుఖాయం..

గెలుపోటములను అత్యంత సమర్థవంతంగా బేరీజు వేయగల శక్తివంతమైన రాజకీయ నాయకుల్లో తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం గులాబీ బాస్ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రప్రదమైన నాయకునిగా గుర్తింపు …చారు. …మకాలిన రాజకీయాలలో ఓటమిలో నుండి గెలుపును అ…లని రానున్న పార్లమెంటు ఎన్నికలపై నిశ్శబ్దమైన వ్యూహరచనలు సిద్ధపరుస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలను కైవసం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ గట్టి ఊపు మీదున్న తరుణంలో మేధావులందరి ఆలోచన గులాబీ బాస్ పై పడింది. అనారోగ్య పరంగా విశ్రాంతి తీసుకుంటున్న గులాబీ బాస్ 40 సంవత్సరాల క్రితం వరంగల్ పార్లమెంటు స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరపున డాక్టర్ కల్పనా దేవి మహిళా నాయకురాలిగా పోటీ చేసి విజయం సాధించిన సందర్భాలను పునరావృతం చేయాలని సరిగ్గా అలాంటి నామకరణంతోనే ముందుకు వస్తున్న పంజా.కల్పనను బలపరచాలని భావిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. అందుకోసం తగు ప్రణాళికలు సిద్ధపరచుకుంటూనే ప్రజా విశ్వాసం కూడగట్టుకోగల సమర్థవంతమైన మహిళ రాజకీయ నాయకురాలిపై దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తుంది. అన్ని విధాలుగా అర్హురాలైయుండి రాజకీయ విధివిధానాలను క్షేత్రస్థాయిలో పరిశీలించగల సవర్ధవంతురాలి కొరకు అన్వేషణ కొనసాగిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. ఎలాగైనా మహిళా నాయకురాలని వరంగల్ పార్లమెంటు బరిలో నిలిపి గెలిపించి తీరాలని తద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో భీఆర్ఎస్ పార్టీ ఉనికిని కాపాడుకోవడంతోపాటు ప్రశ్నించే బలమైన శక్తిని ఉద్యమ గడ్డపై తయారు చేయాలని గులాబీ బాస్ తహతలాడుతున్నట్టు తెలుస్తుంది. అదేతరహాలో అన్ని రకాల అర్హురాలైన పంజా. కల్పన పేరును మొదటి స్థానంలో పరిశీలిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. గులాబీ బాస్ కరుణిస్తే గెలుపు ఖాయమనే విధంగా "కల్పన" సంకల్పం సాధికారత దిశగా ముందుకు సాగగలరని వరంగల్ ప్రజలు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. పంజా కల్పనకు మంచి రోజులు కల్పిస్తూ ఆరంభంలో తను కోల్పోయిన అవకాశాన్ని తిరిగి కల్పించడం ద్వారా తగున్యాయం చేయాలని ప్రజలంతా మంచిమనసుతో, ముక్తకంఠంతో గులాబీ బాసును వేడుకుంటున్నారు.



## అచ్చంపేటలో ప్రజావాణికి అశేష ఆధారణ

(మొదటి పేజీ తరువాయి..)

గ్రామాల్లో సొంతంగా మా నాయకుడు గెలిచాడు అంటూ విందులు, వినోదాలు చేసుకుంటున్నారు. అహంకార నాయకునికి బుద్ధి చెప్పారని ప్రతిఒక్కరు పార్టీలకతీతగా సంతోషాలు, ఆనందాల వెల్లువెట్టుతున్నాయి. స్వేచ్ఛగా క్యాంప్ ఆఫీస్కు ప్రజలు వస్తూ ఎమ్మెల్యేకు నేరుగా సమస్యల వినతులు అందజేస్తున్నారు. నియోజకవర్గంలో నియంత పోకడ నాయకుణ్ణి పరిపాలనతో ప్రజలు భయాందోళన నుండి విముక్తి పొందాము అంటున్నారు. మన ప్రాంత బిడ్డ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను గెలిపించుకోని కాపడుకున్నాం అంటున్న ప్రజానికం... నా ప్రాంత బిడ్డల సంక్షేమమే, ఆర్థిక అభివృద్ధి, సామాజిక న్యాయమే..నా ఎజెండా, ఏకైక లక్ష్యం అంటున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ. పరిపాలనలో మొదటి విజయం సాధించడంలో నియోజకవర్గ ప్రాంత నిరుపేద కుటుంబానికి న్యాయం చేసిన ఎమ్మెల్యే ను ప్రశంసిస్తున్నారు. నియంత పోకడ నాయకుణ్ణి పరిపాలనలో న్యాయం లేదు పైగా పోరాటం చేసిన యువకులపై కేసులు, దాడులు జరిగాయని విమర్శించారు.

**గురుకుల విద్యార్థిని నిఖిత కుటుంబానికి న్యాయం..**

ఇంట్లో ఒకరికి ఉద్యోగం.. గత ఆరు నెలల క్రితం మన్ననూరు గురుకుల బాలికల రెసిడెన్షియల్ లో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి నికిత మృతి చెందిన విషయంపై ఎమ్మెల్యే వంశీకృష్ణ ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ప్రకటిస్తాననడంతో అచ్చంపేట సమాజం సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇది కదా.. పాలించే నాయకుని పరిపాలన విధాన తీరు అంటూ ప్రశంశనలు వెల్లువెత్తుతున్నాయి. ఇదే స్ఫూర్తితో నాయకుణ్ణి పరిపాలన అందరినీ కలుపుకుపోతే పాలించే అవకాశానికి తిరుగులేదు అంటున్న మేధావులు, ప్రజా సంఘాల, పలు పార్టీల నేతలు. ఏదిఏమైనా మీ పాలనలో అచ్చంపేట ప్రాంతం అన్ని రకాల అభివృద్ధి కావాలని, కావాల్సిన సాగునీరు, ఉద్యగ పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు విద్యాలయాలు అధిక మొత్తంలో రావాలని అందరికీ సామాజిక న్యాయం జరగాలని ఆకాంక్షిస్తూన్నారు.




## మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించాలి

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ౦ మంత్రి సీతక్క వినతి
- సీతక్కకు చీర బహూకరించిన రాష్ట్రపతి

**ములుగు (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

గిరిజన జాతర అయిన మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించేందుకు సహకరించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి సీతక్క వినతిపత్రం అందించారు.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని శనివారం ఆమె మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించారు. రెండు సంవత్సరాలకు ఒకసారి తెలంగాణలోని ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరుగు సమ్మక్క-సారలమ్మ తల్లుల గిరిజన జాతర ఆసియా ఖండంలోనే జరిగే అతిపెద్ద గిరిజన జాతర అని వివరించారు. ఈ గిరిజన జాతరకు దేశం నలుమూలల నుండి కోటిన్నరకు పైగా భక్తులు వచ్చి దర్శనం చేసుకుంటారని, అలాంటి గిరిజన జాతర అయిన మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించాలని కోరారు. అలాగే సమ్మక్క-సారలమ్మ తల్లుల చిత్రపటాన్ని అందించారు. కరోనా సమయంలో సీతక్క సేవలకు గుర్తుగా రాష్ట్రపతి సీతక్కకు చీరను బహూకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ పాల్గొన్నారు.



## కేయూలో ర్యాగింగ్..

### 81 మంది అమ్మాయిలు సస్పెండ్..

**హనుమకొండ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ కలకలం రేపుతోంది. వర్సిటీ మహిళా హాస్టల్ లో చాప కింద నీరులా ర్యాగింగ్ భూతం విస్తరిస్తోంది. జూనియర్ విద్యార్థినిలపై సీనియర్ విద్యార్థినులు ర్యాగింగ్ కు పాల్పడ్డారనే ఆరోపణలతో ఏకంగా 81 మంది స్టూడెంట్స్ ను వర్సిటీ అధికారులు హాస్టల్స్ నుంచి సస్పెండ్ చేశారు. మూడు రోజుల కిందట ఫ్రెండ్లి పరిచయాల పేరుతో తనను సీనియర్ విద్యార్థినులు ర్యాంగింగ్ చేశారని కామర్స్ విభాగానికి చెందిన ఓ విద్యార్థిని వర్సిటీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో ర్యాగింగ్ భూతం వెలుగులోకి వచ్చింది. తమను రాత్రివేళల్లో వర్సిటీ హాస్టల్స్ రూముల్లోకి పిలుచుకుని పరిచయం చేసుకోవాలని సీనియర్ విద్యార్థులు దురుసుగా మాట్లాడుతున్నట్టు విద్యార్థి నులు తెలిపారు. అంతే కాకుండా క్యాంపస్ లోని ఆడిటోరియం దగ్గరకు తమను బలవంతంగా పిలిపించారని, అక్కడ రైళ్లలో పల్లీలు అమ్ముకునే తీరును తమకు చూపాలని, పాటలు పాడాలని, డ్యాన్స్ లు చేయాలని వేధింపులకు గురిచేసినట్లు జూనియర్ విద్యార్థినిలు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వర్సిటీ హాస్టల్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ వై. వెంకయ్య విచారణ నిర్వహించి మూడు రోజుల్లో వరుసగా 81 మంది విద్యార్థినులను వారం పాటు హాస్టల్స్ నుంచి సస్పెండ్ చేశారు. సస్పెండైన వారిలో జువాలజీ విభాగంలో 25 మంది, కామర్స్, ఎకానమిక్స్ విభాగాల్లో 28 మంది చొప్పున ఉన్నారు. కాకతీయ యూనివర్సిటీలో ర్యాగింగ్ జరగలేదని పరిచయ వేదిక కార్యక్రమం పేరుతో జూనియర్లను సీనియర్లు పిలిచి మాట్లాడిన అంశాన్ని సీరియస్ గా తీసుకొని ముందు జాగ్రత్తగా విద్యార్థులకు హెచ్చరిక లాగా ఉండేందుకు సీనియర్లపై చర్యలు తీసుకున్నామని కాకతీయ యూనివర్సిటీ వీసీ రమేష్ తెలిపారు. హాస్టల్ డైరెక్టర్ సమక్షంలో పరిచయ కార్యక్రమం పూర్తైన తర్వాత మరోసారి హాస్టల్లో పరిచయ కార్యక్రమాన్ని పెట్టుకున్న తీరును యాంటీ లాగిన్ కమిటీ నిర్ధారణ చేయడంతో ఐదు రోజుల పాటు హాస్టల్ నుంచి డిపార్ట్మెంట్లకు సంబంధించిన 81 మందిని సస్పెండ్ చేశామని వర్సిటీ వీసీ రమేష్ వెల్లడించారు.



# ఆ గురుకులంలో కనీస వసతులు కరువు?

- ఎస్సీ విద్యార్థులు అంటే అంత చులకన..
- సమస్యలు పరిష్కరించకుంటే ఆర్సిఓ కార్యాలయం ముట్టడిస్తాం
- మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూల కేశవులు



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 23:**

విద్యార్థుల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు కోట్లు రూపాయలు వెచ్చించి అన్ని వర్గాల విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల సంక్షేమ పాఠశాలలు వసతి గృహాలను ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు భిన్నంగా మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని ఉన్న బాలుర ఎస్సీ గురుకుల పాఠశాలలో అన్ని సమస్యలే అన్న విధంగా తిష్ట వేసింది.,...? గురుకులంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కొరకు మాలల చైతన్య సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మూల కేశవులు సంఘటన స్థలానికి చేరుకొని గురుకుల పాఠశాలను సందర్శించడం జరిగింది. ఎస్సీ గురుకుల పాఠశాల వసతి గృహంలో 570 మంది విద్యార్థులు ఉన్నారు. స్కూల్లో అపరిశుభ్రత లోపంతో విద్యార్థులు తమ గోడును ఎవరికి చెప్పుకోలేక అనేక అవస్థలు ఎదుర్కొంటున్నారని కేశవులు అన్నారు. డైనింగ్ హాల్స్ చాలా చిన్నగా ఉండటం వల్ల బయట ఉన్న గట్ల గృహ గుహల్లోకి వెళ్లి విద్యార్థులు కాలయాపన చేస్తున్నారని నెపంతో ప్రిన్సిపాల్ రహీం విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పకుండా తమ ఇష్టం వచ్చినట్లు విద్యార్థులను కర్రలతో చిత్రహింసలు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. పాఠశాలలో 34 బాత్రూమ్స్ లకు గాను ఏ ఒక్కటి దానికి డోర్లు లేక స్నానాలు చేసిన అనంతరం బట్టలు మార్చుకోవడానికి కూడా అనేక ఇబ్బందులు పడుతున్నారు. దళిత విద్యార్థులే కదా అన్న విధంగా ప్రిన్సిపాల్ వ్యవహార శైలి ఏ మాత్రం బాగాలేదని ఆయన విమర్శించారు. ప్రిన్సిపాల్ తో పాటు సంబంధిత ఉపాధ్యాయులు స్కూల్లో ఉంటే విద్యార్థుల సమస్యలు వారికి తెలిసేవన్నారు. అస్తవ్యస్తంగా ఉన్న గురుకుల పాఠశాలను క్రమ పద్ధతిలో ఉంచే విధంగా సంబంధిత ఆర్సిఓ ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. లేనియెడల ఆర్ సి ఓ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని ఘాటుగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పత్తి యాదయ్య, మంత్రి వెంకటరాములు, గాజుల యాదగిరి, విష్ణుమూర్తి, పుత్తేపురం బాలయ్యలు ఉన్నారు.



## 25 మందికి వేసక్టమీ ఆపరేషన్లు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

సుదీర్ఘకాలం అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం వేసెక్టమీ ఆపరేషన్లు నిర్వహించారు.కేవలం 3 నిమిషాల వ్యవధిలో 25 మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేసారు.డిప్యూటీ డీఎంహెచ్ఓ గుండాల మురళీధర్ మాట్లాడుతూ... కుటుంబ నియంత్రణ ఆపరేషన్ వేసెక్టమీ చేయించుకోవడానికి పురుషులు వెనుకడుగు వేస్తున్నారన్నారు. అత్యధికశాతం మహిళలే ట్యూబెక్టమీ చేయించుకుంటున్నారన్నారు. వాస్తవానికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ఆడవారి కంటే మగవాళ్లకే చాలా సులువుగా ఉంటుందని తెలిపారు. దీని ద్వారా ఆరోగ్యం లో కాని దాంపత్య జీవితంలో ఏమీ మార్పులు ఉండవన్నారు. మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ నుండి డాక్టర్ ప్రదీప్ రెడ్డి సర్జరీ నిర్వహించగా. డాక్టర్ జ్వలిత పర్యవేక్షణలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు నందన, వంశీ కృష్ణ,చైతన్య , మానస, హెడ్ నర్సు సుగుణ, మాధవి, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా పీవీ వర్ధంతి వేడుకలు

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

ఆర్థిక సంస్కరణలతో దేశానికి దిశా నిర్దేశం చేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు19వ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ క్యాంపు కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా సోమ రాజశేఖర్ మాట్లాడుతూ అనర్గళంగా 17 భాషలు మాట్లాడగలిగిన బహుముఖ ప్రజ్ఞాశాలి బహుబాషా కోవిదుడు అర్థశాస్త్రం,చరిత్ర,చట్టం, రాజకీయాలు, కళలు లాంటి రంగాలలో పట్టున్న వ్యక్తి ఉమ్మడి రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ 4 వ ముఖ్యమంత్రి గా విశేష సేవలందించిన తెలంగాణ ముద్దుబిడ్డ అని కొనియాడారు. ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడే 1972 లో భూసంస్కరణలు చేపట్టి భూస్వామ్య వ్యవస్తను రూపుమాపి దున్నేవాడికే భూమి అని పిలుపునిచ్చారని, పీవీ హాయంలోనే దేశంలోనే మొదటిసారి పేద విద్యార్థులకు గురుకుల విద్య ను ప్రారంబించారని,దేశం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రధాని గా పగ్గాలు చేపట్టి దేశ ఆర్థిక వ్యవస్థను సంస్కరణలతో గాడిన పెట్టిన మాహా మేధావి,పార్టికి కష్ట కాలంలో అండగా,అధిష్టానానికి విధేయుడిగా ఉన్నాడని, భాబ్రి మసీదు వివాదం 1991 ఆర్థిక మాంద్యం,మహారాష్ట్ర లో బారీ భూకంపం లాంటి సంఘటనల ను సమర్దవంతంగా ఎదుర్కొన్నన్న వ్యక్తి పివి నరసింహా రావు అని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళ మండల అధ్యక్షురాలు బూరుగుల ప్రశాంతి,కాంగ్రెస్ పార్టీ నాయకులు కాన్గాడి అచ్చిరెడ్డి,బొమ్మన బోయిన రామ్మూర్తి యాదవ్,గాండ్ల సంజీవ, కర్ర అశోక్ రెడ్డి, సురేందర్, గుంజి నర్సింహులు, కల్లూరి కుషాల్, ముదసాని సురేష్, వినోద్ యాదవ్, మనోహర్, ప్రవీణ్, భరత్ కుమార్, జనార్ధన్, శీలం హరిత, తాటికాయల రాణి, మహేశ్వరి, అనిత, యశోద తదితరులు పాల్గొన్నారు.





## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలో మొదటి స్థానంలో నిలిచిన జిల్లా వాసి

- జాతీయ స్థాయి కబడ్డీ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారుడు నందకిషోర్..



**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 23:**

67వ. స్కూల్ గేమ్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి అండర్ 17వ. బాలుర కబడ్డీ పోటీలు హనుమకొండలో జరిగిన టోర్నమెంట్లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టు నల్గొండ జిల్లా జట్టుపై అత్యంత ప్రతిభను కనబరిచి ఫైనల్లో. హెూరా హెూరీగా సాగిన పోటీల్లో నాగర్ కర్నూల్ జిల్లా క్రీడాకారుడు నందకిషోర్ క్రీడరంగంలో ప్రతిభ ప్రదర్శన చాటుకోవడం వల్ల రాష్ట్రస్థాయిలోనే మొదటి స్థానంలో నిలిచేందుకు కీలక పాత్ర పోషించాడు. నందకిషోర్ క్రీడాకారుడు కామారెడ్డి జిల్లాలో జనవరిలో జరిగే స్కూల్ గేమ్స్ జాతీయస్థాయి నేషనల్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్ కు ఎంపిక కావడం జరిగిందని నాగర్ కర్నూల్ జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి పాండు తెలిపారు. నాగర్ కర్నూలు జిల్లా క్రీడాకారుడు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక కావడంతో జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం. గోవిందరాజులు, జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ పాండు, జిల్లా ఎస్ పి సి సెక్రెటరీ ప్రసాద్ గౌడ్ , జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డిలు హర్షం వ్యక్తం చేస్తూ క్రీడాకారున్ని ప్రత్యేకంగా అభినందించారు. మంచి నైపుణ్యం గల క్రీడాకారులు తయారు చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు ,కోచ్ మేనేజర్లందరి కూడా జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తరఫున ప్రత్యేకమైనటువంటి అభినందనలు తెలిపారు. లింగాల పాఠశాల 10వ. తరగతి విద్యార్థి నందకిషోర్ జాతీయ స్థాయి క్రీడల్లో మంచి క్రీడ స్ఫూర్తిని చాటి రాణించాలని ఈ సందర్భంగా డీఈఓ గోవిందరాజులు కోరారు.



## విద్యార్థులు అనుకుంటే ఏదైనా సాధించవచ్చు

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

విద్యార్థులు అనుకుంటే ఏదైనా సాధించవచ్చని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. శనివారం పెద్ద అంబర్ పేట మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం లో గల శ్రేయస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ రింగ్ టెక్నాలజీ కళాశాలలో అటానమస్ నిర్వహించిన తొమ్మిదవ అలోమ్ని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తాను కూడా ఇదే కాలేజీలో 2014 నుంచి 2018 వరకు ఇంజనీరింగ్ పూర్తి చేశానన్నారు. కళాశాలలో యాజమాన్యంతో పాటు ప్రొఫెసర్లు లెక్చరర్లు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యను బోధిస్తూ ముందు పోతున్నారని అన్నారు. ఈ కళాశాలలో తాను పూర్వ విద్యార్థి గా ఉండడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అనంతుల హృదయ రెడ్డి మాట్లాడుతూ మామిడాల యశస్వి రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడం తమ కళాశాల కు ఎంతో గర్వంగా ఉందన్నారు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కే సాగర్, సురేష్ ఆకెళ్ళ ఫార్మర్ ప్రిన్సిపాల్, హెచ్ఓడీ లు, అలుమ్ని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పీవీ కీర్తి పెంచేలా ప్రభుత్వం పని చేస్తుంది

- సీఎం రేవంత్ రెడ్డి
- గవర్నర్ తమిళి సైతో కలిసి పీవీకి నివాళులు



**హైదరాబాద్ (నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23:**

మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహా రావు కీర్తిని పెంచేలా తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పీవీ నరసింహా రావు 19వ వర్ధంతి సందర్భంగా నెక్లెస్ రోడ్డులోని పీవీ ఘాట్ వద్ద గవర్నర్ తమిళి సైతో కలిసి రేవంత్ రెడ్డి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..దేశ కీర్తిని ప్రపంచానికి చాటిన గొప్ప మేధావి పీవీ అని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రశ్నార్థకంగా మారినప్పుడు సాహసోపేత నిర్ణయాలు తీసుకున్నారన్నారు. బంగారాన్ని కుదవ పెట్టి అప్పులు తేవడంపై పీవీ తన మాటల్లో తెలివైన వాడు సగం ఆస్తిని కుదవపెట్టి అయినా సరే మిగతా ఆస్తిని కాపాడుకుంటారని చెప్పిన సంగతిని రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. పరిపాలనలో సమూల మార్పులు తెచ్చి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి పీవీ నరసింహా రావు అని రేవంత్ రెడ్డి అన్నారు. భూమిని పేదవాడికి అందుబాటులోకి తీసుకొచ్చిన పాలన వేత్త అని, పేదలకు భూములు పంచడానికి పీవీ బలమైన పునాదులు వేశారన్నారు. పీవీ మన మధ్య లేకపోయినా వారి సంస్కరణలు సదా ఆచరణీయం అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పీవీ ఘాట్, జైపాల్ రెడ్డి ఘాట్ లను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. వీరిద్దరూ తెలంగాణకు లంకె బిందెల్లాంటి వారని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, అధికారులు పాల్గొన్నారు.

**ఢిల్లీలో పీవీకి డిప్యూటీ సీఎం భట్టి నివాళి..**

ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో జరిగిన దివంగత మాజీ ప్రధాని పి.వి.నరసింహారావు 19వ వర్ధంతి కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని పీవీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ పీవీ తన ప్రతిభా, సామర్థ్యాలతో దేశానికి ప్రధాని కావడంతో దేశ పరిపాలనను ఆర్థిక సంస్కరణలతో కొత్త పుంతలు తొక్కించిన పరిపాలన దక్షుడు కొనియాడారు. తెలుగు వారి ఖ్యాతిని తన పాలనతో ప్రపంచానికి చాటరన్నారు. పీవీ పాలనతో దేశం అనేక సంక్షోభాల నుంచి గట్టెక్కిందన్నారు. పీవీ స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ దేశ ప్రగతి కోసం పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ భవన్ అధికారి ఐఏఎస్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు.

## అంబులెన్స్‌లో పురిటి నొప్పులు ప్రసవం చేసిన 108 సిబ్బంది

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23,బోనకల్లు,మాగి ముఖేష్ ప్రతినిధి:**



అంబులెన్స్ తో ప్రసూతి శిశువు జననం బోనకల్ మండలం గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ఇరుగు స్వాతి (32)పురిటి నొప్పులతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు 108కి సమాచారం అందించారు.108 సిబ్బంది హుటాహుటిన గర్భిణీ ఇంటికి చేరుకొని కురిటినొప్పులు ఎక్కువ అవ్వడంతో ఖమ్మం మాతా శిశు ఆసుపత్రికి తరలించే క్రమంలో చింతకాని మండలం రామకృష్ణాపురం దగ్గరలో ప్రసూతి నొప్పులు ఎక్కువ కావడంతో 108 సిబ్బంది కోట భానుసహన్ కలసాని వెంకటరావు ఆశా వర్కర్ ఇరుగు శిరోమణి అంబులెన్స్ లోనే ప్రసవం చేశారు.అనంతరం ఖమ్మం మాతా శిశు ఆసుపత్రికి తరలించారు స్వాతి పండంటి శిశువుకి జన్మనివ్వడం జరిగింది.

## క్రిస్మస్ కానుకగా క్రైస్తవులకు దుస్తుల పంపిణీ

**(నేటి ఫోకస్ న్యూస్)డిసెంబర్ 23,మధిర,మాగి ముఖేష్ ప్రతినిధి:**

తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో శనివారం నాడు మధిర రెడ్డి గార్డెన్ నందు క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేద క్రైస్తవులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ఆదేశాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు క్రిస్మస్ కానుకగా నూతన వస్త్రాలు పంపిణీ చేసి విందు ఏర్పాటు చేశారు.మున్సిపల్ చైర్మన్ మొండితోక లత, మధిర మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎంపీడీఓ సిలార్ సాహెబ్,ఎంపీపీ మొండెం లలిత, మున్సిపల్ కౌన్సిలర్ మల్లాది వాసు,ఎర్రగుంట లక్ష్మి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంసెట్టి కిషోర్ చేతుల మీదుగా దుస్తులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ఐఎన్టీయూసీ పట్టణ అధ్యక్షుడు షేక్ బాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు,పాటిబండ్ల సత్యంబాబు,దుంప వెంకటేశ్వర రెడ్డి,నిడమనూరు వంశీకృష్ణ, సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు, తలుపుల వెంకటేశ్వర్లు,మోదుగు బాబు,కోటా డేవిడ్,మైలవరపు చక్రి, ఎర్రగుంట రమేష్,బొబ్బిళ్ళపాటి బాబురావు మరియు వివిధ సంఘాల పాస్టర్లు వివిధ వాదాల్లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





## వైకుంట ఏకాదశి సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు

– రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల శేఖర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ డిసెంబర్ 23:**

వైకుంఠ ఏకాదశి సందర్భంగా శనివారం వెంకటేశ్వర స్వామి ఆలయంలో రమ్య ఇండస్ట్రీ అధినేత బండ్ల రాజ శేఖర్ రెడ్డి దంపతులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజ లు చేశారు. దొడ్డి కేటి దొడ్డి మండలం పాగుంట గ్రామం లో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఇండస్ట్రియల్ అధినేత దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఇండస్ట్రియల్ అధినేత రాజశేఖర్ రెడ్డి దంపతులకు అర్చకులు వేదమంత్రాలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. తధానంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



